# EXPERIMENT – 2

## వాలు తలంపై వస్తువు చలనం-2

**ఉద్దేశ్యము** : వాలు కోణం పెరిగితే, వాలు తలంపై కదిలే వస్తువు త్వరణం పెరుగుతుందని నిరూపించుట.

**కావలసినవి** : ఒకే పరిమాణం గల పుస్తకాలు - 6, గాజుగోళీ, స్టాప్‌వాచ్, 2 మీ. పొడవున్న ప్లాస్టిక్ గొట్టం, మార్కర్ పెన్, స్టీలుపళ్ళెం, కోణమానిని.

**సూత్రము** : వాలుతలంపై జారవిడచి వస్తువు తొలివేగం u = 0

$S = ut + \frac{1}{2}at^2$

$S = \frac{1}{2}at^2$

$2s = at^2$

త్వరణం $a = \frac{2s}{t^2}$



**విధానము** :

- 2 మీ. పొడవున్న ప్లాస్టిక్ గొట్టమును దాని పొడవు వెంట చీల్చి వస్తువు కదిలే కాల్వ వంటి మార్గం (ట్రాక్) గా చేయాలి.
- ఈ ట్రాక్‌పై మార్కర్ పెన్‌తో '0' నుండి 200 సెంమీ. ల వరకు కొలతలను గుర్తించాలి.
- ఒక చివర ఎత్తుగా ఉండేటట్లు ట్రాక్ క్రింద ఒక వైపు పుస్తకాలను పేర్చాలి.
- రెండవ చివర అంచువద్ద స్టీలు పళ్ళెంను ఉంచాలి.
- 100 సెం.మీ.ల మార్కు (s) నుండి గోళీని విడచిపెట్టి వెంటనే స్టాప్‌వాచ్‌ను ఆన్ చేయాలి.
- గోళీ నేలను చేరిన వెంటనే స్టీలు పళ్ళెమును ఢీకొని శబ్దం వస్తుంది. వెంటనే స్టాప్‌వాచ్‌ను ఆపివేయాలి
- ప్రయాణించిన కాలం ($t_1$) ను పట్టికలో నమోదుచేయాలి.
- ఇదే విధంగా రెండుసార్లు చేసి $t_2$ ,$t_3$ లను కనుగొనాలి.
- సరాసరి కాలం $\frac{(t_1+t_2+t_3)}{3}$ ద్వారా గణించి పట్టికలో నమోదు చేయాలి.
- త్వరణం $a = \frac{2s}{t^2}$ ద్వారా త్వరణంను గణించి పట్టికలో నమోదు చేయాలి.
- **ఈ సందర్భంలో క్షితిజ తలానికి, వాలు తలానికి మధ్య గల కోణమును కోణమానినితో కనుగొని పట్టికలో నమోదు** చేయాలి.
- **ఈ ప్రయోగాన్ని వాలుకోణం మార్చి మరో రెండుసార్లు** చేయాలి.

ignitephysics.weebly.com

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

## పరిశీలనలు :

| క్ర.సం. | వాలు కోణం | దూరం (సెం.మీ. లలో) | కాలం | | | సరాసరి కాలం $(t)$ | $a = \frac{2s}{t^2}$ |
|---|---|---|---|---|---|---|---|
| | | | $t_1$ | $t_2$ | $t_3$ | $\frac{(t_1 + t_2 + t_3)}{3}$ | |
| 1. | | 100 | | | | | |
| 2. | | 100 | | | | | |
| 3. | | 100 | | | | | |
| 4. | | 100 | | | | | |
| 5. | | 100 | | | | | |
| 6. | | 100 | | | | | |
| 7. | | 100 | | | | | |

పై పట్టికలోని అంశాల నుండి ఈ క్రింది విషయాలు పరిశీలించబడినవి.

- వాలుకోణం పెరిగితే వస్తువు త్వరణం పెరుగుతుందని గమనింపబడినది.

## జాగ్రత్తలు :

- స్టాప్ వాచ్‌ను సరైన సమయంలో ఆన్ / ఆఫ్ చేయాలి.
- ట్రాక్ పై రీడింగులు కింద నుండి పైకి ఉండేలా, ట్రాక్ ను అమర్చాలి.
- గోళీని వదలడం, స్టాప్‌వాచ్‌ని ఆన్ చేయడం రెండూ ఒకేసారి చేయాలి. కనుక చాలా జాగ్రత్తగా, శ్రద్ధగా చేయాలి.

## ఫలితము :

- వాలుకోణం పెరిగితే, వస్తువుల త్వరణం పెరుగుతుందని నిరూపించబడింది.

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com